# చెస్‌తో విద్యార్థుల్లో ఏకాగ్రత

● చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి

చిట్యాల, డిసెంబర్ 14 : చెస్ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, మేధాశక్తి పెరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, కమిషనర్ రాందుర్గారెడ్డి అన్నారు. చిట్యాల ఉన్నత పాఠశాలలో 67వ ఎస్‌జీఎఫ్ 14-17 సంవత్సరాల బాలబాలికల జిల్లా స్థాయి చెస్ సెలక్షన్ పోటీలను గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చిట్యాల ఉన్నత పాఠశాలలో చెస్ పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, స్లీవమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ, జిల్లా క్రీడల కార్యదర్శి వాసుదేవరావు, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి బాదం భిక్షపతి, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శరత్, మాధవి, రాధిక, రేవతి, పీటీ మోహన్‌రెడ్డి, సైదులు, కవిత, మంజుల, గఫార్, యాదయ్య పాల్గొన్నారు.


స్మార్ట్ టీవీలను అందిస్తున్న తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ సభ్యులు మయూర్ రెడ్డి

## డిజిటల్ తరగతులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య

● డీఈఓ నారాయణరెడ్డి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్14 : ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని డీఈఓ నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు 25 స్మార్ట్ టీవీలను బండారు మయూర్ రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించడానికి స్మార్ట్ టీవీలు ఉపయోగ పడుతాయన్నారు. తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీ గౌడ్, సర్పంచ్ శ్రీహరి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, ఎంఈఓ శ్రీధర్, హెచ్ఎం సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలి

● ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికులకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్
● నల్లగొండలో బీఆర్‌టీయూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన



నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న ఆటోడ్రైవర్లు

నల్లగొండ రూరల్, డిసెంబర్ 14 : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు, ఓనర్లు,ఆటో డ్రైవర్లు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని బీఆర్‌టీయూ ఆటో డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ నాజర్ అలీ మీర్జా, నియోజకవర్గ అధ్యక్షుడు కలగోని యాదయ్య గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో పది రోజులుగా 90 శాతం మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తారని, ఆటోల్లో ఎక్కే వారు లేకుండా పోయారని వాపోయారు. ట్రాన్స్‌పోర్టు రంగం కార్మికులకు జీవనభృతి కింద నెలకు రూ.15 వేలు అందజేయాలన్నారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నరేందర్, రమేశ్, సుదర్శన్, జహంగీర్ , ఈదుల వెంకన్న, బాబా సైదులు, శ్రీను, శంకర్, వజ్రయ్య, హుస్సేన్, సైదులు పాల్గొన్నారు.

## 16న బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, డిసెంబర్ 14 : నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిరేకల్ సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి బీఆర్ఎస్ శ్రేణులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 18న నల్లగొండ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

నీలగిరి, డిసెంబర్14 : నల్లగొండ మున్సిపల్ సర్వసభ్య సమావేశం ఈనెల 18న చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలంలో అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

# క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

● తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి


మాట్లాడుతున్న జడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి, డిసెంబర్ 14 : క్రైస్తవుల సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. మండలంలోని మల్లేపల్లివారిగూడెంలో బేతనియ క్రిస్టియన్ మినిస్ట్రిస్ చర్చిలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో పాల్గొని మాట్లాడారు. క్రిస్టియన్ల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడంతోపాటు వారి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామన్నారు. కార్యక్రమంలో చర్చి నిర్వాహకురాలు పాస్టర్ ప్రీతి ప్రశాంత్, మాజీ సర్పంచులు చింత కుంట్ల రవీందర్‌రెడ్డి, జాకటి మోష, పాస్టర్లు కత్తి డేవిడ్ రాజు, ఎం.రవికుమార్, యేసయ్య, లాజరస్, తిమోతి పాల్గొన్నారు.

## 17న విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

రామగిరి, డిసెంబర్ 14 : విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న హైదరాబాద్‌లో ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని విశ్వబ్రాహ్మణులంతా ఆహ్వానితులేనని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ సోదరులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ముసాపేటలోని ఫినాకిల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల, మెట్రో పిల్లర్ నంబర్ 898, హనుమాన్ టెంపుల్ దగ్గర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 98481 99744 నంబర్ సంప్రదించాలని సూచించారు.

## లింగ వివక్షను రూపుమాపాలి : సీడీపీఓ నిర్మల


అప్పాజీపేటలో మాట్లాడుతున్న సీడీపీఓ నిర్మల

నల్లగొండ రూరల్, డిసెంబర్ 14 : సమాజంలో లింగవివక్షను రూపుమాపడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. మండలంలోని అప్పాజీపేట, దోమలపల్లి హైస్కూల్‌లో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడే అన్నిరంగాల్లో రాణించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు రేణుక,పద్మ , విజయలక్ష్మి, మంగ, నాగమణి , శోభ, కవిత పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

చండూరు, డిసెంబర్ 14 : ఈ నెల 18న చేపట్టనున్న చలో ఢిల్లీని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కురుపాటి సుదర్శన్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో గురువారం చలో ఢిల్లీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశ పెట్టాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఈనెల 18,19 తేదీల్లో చలో ఢిల్లీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇరిగి గురునాథ్, తలారి పరమేశ్, బొడ్డు యాదయ్య, మాదిగ సర్పంచుల ఫోరం జిల్లా నాయకులు కరుణశ్రీ రవీందర్, తలారి శ్రీకాంత్, సాగర్ కొమ్ము గణేశ్, దాసరి రవితేజ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడిగా పరమాత్మ


పరమాత్మకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న హరిచందన

నీలగిరి, డిసెంబర్ 14: రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడిగా నల్లగొండ జిల్లాకు చెందిన చిలుకూరి పరమాత్మ ఎన్నికయ్యారు. నవంబర్‌లో ఫార్మసీ ప్యానల్ కమిటీకి ఆరుగురు సభ్యులకు జరిగిన ఎన్నికల్లో మొత్తం 81మంది పోటీ చేశారు. అందులో పరమాత్మ బలపర్చిన ప్యానల్ సభ్యులు భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో గురువారం ఎన్నికల సంఘం అధికారి ఆయుష్ డైరెక్టర్ హరిచందన ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర ఫార్మసీని ఏర్పాటు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. అంతేగాకుండా డాక్టర్ల చేతి గొలుసుకట్టు రాతలకు వ్యతిరేకంగా పోరాడి అక్షరాలను విడిగా రాసేలా సుప్రీంకోర్టు చేత తీర్పు చెప్పించడంలో కీలక భూమిక పోషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను బలపర్చిన ప్యానల్‌ను గెలిపించిన ఫార్మసిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ చైర్మన్‌ను ఎన్నుకోనున్నట్లు చెప్పారు.

## మూడో రోజు పోస్టల్ సిబ్బంది సమ్మె


మునుగోడులో సమ్మె చేస్తున్న ఉద్యోగులు

మునుగోడు, డిసెంబర్ 14 : తమ డిమాండ్లను నెరవేర్చాలని పోస్టల్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మూడో రోజు కూడ కొనసాగింది. మండల కేంద్రంలో తపాలా కార్యాలయం ఎదుట పోస్టల్ సిబ్బంది గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమకు కనీస వేతనాలు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు నిరసన కొనసాగించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు శ్రీనివాస్, బి.నగేశ్, అరుణ, యాదగిరిస్వామి, దుర్గభవాని, బి.యాదయ్య, ఎస్.కే యూసఫ్, దివ్య, రాధ, గణేశ్, లావణ్య, సింధులహరి పాల్గొన్నారు.

## కోరుకొండ సైనిక పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

నీలగిరి, డిసెంబర్14 : 2024-25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక పాఠశాలలో 6, 9వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. 6వ తరగతిలో ప్రవేశానికి 10 నుంచి 12 ఏండ్ల వయస్సు కలిగి, 2024 మార్చి 31 వరకు 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 9వ తరగతిలో ప్రవేశానికి 13 నుంచి 15 ఏండ్ల వయస్సు కలిగి, 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. జనరల్, ఎక్స్ సర్వీస్ మన్, రక్షణ దళాల్లో పని చేసేవారి పిల్లలు, ఓబీసీ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఫీజు రూ.650, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 500 ఉంటుందని తెలిపారు. https:// exa ms.nta.ac.in/AISSEE/ వెబ్ సైట్‌లో ఈ నెల 16 వరకు దరఖాస్తు చేసుకోవాలని, జనవరి 21న ప్రవేశపరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## బైరవునిబండకు ఆర్టీసీ బస్‌ను పునరుద్ధరించాలి

శాలిగౌరారం, డిసెంబర్ 14 : నకిరేకల్ నుంచి శాలిగౌరారం మీదుగా బైరవునిబండ, అమ్మనబోలు, మోత్కూర్ వరకు టీఎస్‌ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని బైరవునిబండ సర్పంచ్ దండ రేణుకాఅశోక్‌రెడ్డి గురువారం నల్లగొండ డిపో మేనేజర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నందున మా గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. తక్కెళ్లపహాడ్ మాజీ సర్పంచ్ గోదల నరేందర్‌రెడ్డి ఉన్నారు.

## రైతుల ప్రయోజనాల కోసమే ప్రాజెక్టు నీటి విడుదల

శాలిగౌరారం, డిసెంబర్ 14 : శాలిగౌరారం ప్రాజెక్టు ఆయకట్టు రైతుల ప్రయోజనాల కోసమే ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాల్వల ద్వారా సాగు నీటిని విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ ఏఈ రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నీటి విడుదల విషయంపై ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తమకు సమాచారం ఇవ్వలేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని అనడం సరైంది కాదన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులకు సమాచారం అందించి సాగు నీటిని విడుదల చేశామని ప్రకటనలో పేర్కొన్నారు.